తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి



## కన్నుల పండువగా తులసి దామోదర కల్యాణం

**కట్టంగూర్, నవంబర్ 5 ప్రభాతవార్త**



కార్తీక మాసం చిలుకు ద్వాదశి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీ లక్ష్మీనారాయణ దేవస్థానంలో తులసీ దామోదర కల్యాణాన్ని ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రతిమలను ప్రతిష్టించి ఘనంగా కళ్యాణ నిర్వహించారు. కార్యక్రమంలో మహిళల పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఉదయం శివునికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కడవేరు కృష్ణవేణి, కొత్త శోభ, మణెమ్మ సంధ్య,రూప,పారిజాత,నాగమ్మ ఆలయ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, కోమటి భాస్కర్, మీలా వేణు, కాపుగంటి గోపి, కడవేరు మల్లికార్జున్ ,బండారు అరుణ్, రెడ్డిపల్లి సైదులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిని సాధించాలి

**నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**కట్టంగూర్, నవంబర్ 5 ప్రభాతవార్త**



యువత స్వయం ఉపాధిని సాధించాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మండలకేంద్రంలోని 3వవార్డు సభ్యురాలు అంతటి నాగమణినగేష్ ఏర్పాటు చేసిన నూతన హోటల్ను ఎమ్మెల్యే చిరుమర్తి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని సాధించి నలుగురికి ఉపాధిని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎ ంపిపి గడుసు కోటిరెడ్డి, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సి ంహ,పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సి ంహగౌడ్, ఎంపిటిసిలఫోరం , రెడ్డిపల్లి మనోహర్, అంతటి యశ్వంత్ పాల్గొన్నారు.

## వర్షానికి పడిపోయిన వరి పొలం

**అనంతగిరి, నవంబర్ 5 ప్రభాతవార్త**



మండల పరిధిలోని పాలవరం గ్రామంలో శుక్రవారం కురిసిన వర్షానికి కోత దశలో ఉన్న వరి పొలాలు నేలకొరిగాయి. ఆయకట్టు గ్రామమైన పాలవరంలో ఎక్కువ శాతం మంది రైతులు వరిని సాగు చేశారు. అదునులో సాగు చేసినప్పటికీ పొలాలకు తెగుళ్లు సోకడంతో వాటి నివారణకు క్రిమిసంహారక మందులను పిచికారీ చేయంతో తెగుళ్లు అదుపులోకి వచ్చాయి. ఈ క్రమంలో ఇటీవల కురిసిన వర్షానికి పంట పొలాలన్నీ నేలకొరగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీరా పంట చేతికందే తరుణంలో ఇలా వర్షాలు కురిసి నేలరాలడంతో తీవ్రంగా నష్టపోతున్నామంటున్నారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించి ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## సాయి మందిరంలో ఘనంగా అభిషేకాలు

**నడిగూడెం, నవంబర్ 5 ప్రభాతవార్త**



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో 21వ వార్షికోత్స వ వేడుకలు శనివారం ముగిశాయి. బాబా వారికి మంగళ స్నానం, సుప్రభాత సేవతో కార్యక్రమాలను ప్రారంభించారు. పంచామృత ఫల రసాలతో ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు. అనంతరం ప్రత్యేక పుష్పాలంకరణ, సహస్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆధా త్మిక సందేశాలు, సాయి సత్సంగ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను కన్నులవిందుగా తిలకించారు. మద్యాహ్న హారతి అనంతరం తీర్ధప్రసాదాల వితరణ, అన్నదానంతో కార్యక్రమాలు ముగిశాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మండవ వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, మహేష్, ఉపేందర్, దయాకర్, శ్రీనివాసరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఆకాశ దీపోత్సవం

**నడిగూడెం, నవంబర్ 5 ప్రభాతవార్త**



స్థానిక శ్రీ కోదండరామస్వామి ఆలయం లో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆకాశ దీపోత్స వ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి నూనెను సమర్పించారు. దీపాలను వెలిగించారు. ఆకాశ దీపోత్స వంలో నూనె వేసి శుభాలు కలగాలని ప్రార్ధించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ నెల 7న జ్వాలా తోరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆకాశ దీపోత్స వంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. తీర్ధప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## చంద్రశేఖర్ 47వ వర్ధంతి

**కోదాడ రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త**



పిడిఎస్‌యు నిర్మాత జంపాల చంద్రశేఖర్ 47వ వర్ధంతిని శనివారం స్థానిక ఎంఎస్ కళాశాల ఆవరణలో పిడిఎస్‌యు ఆధ్వర ్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఆహ్వాన సంఘం జిల్లా అధ్యక్షుడు రాయపూడి చిన్ని మాట్లాడుతూ పిడిఎస్‌యు 48 వసంతాల ఉద్యమ ప్రస్థానంలో విద్యార్థుల పోరాటాలకు చిరునామాగా నిలిచిందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో పురుడు పోసుకున్న పిడిఎస్‌యు నేడు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. నూతన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం, శాస్త్రీయ విద్యా విధానం కోసం జరిగిన ఉద్యమాల్లో జార్జ్, జంపాల, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి, స్నేహలత, కోలా శంకర్, వీరారెడ్డి, వీరన్నలు ఇలాంటి ఎందరో విప్లవ విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించారన్నారు. వారి ఆశయసాధనలో నిరంతరం విద్యార్థుల సమస్యలపై పనిచేయడమే వారికిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాపర్తి రామనర్స య్య, నాయకులు కోటయ్య, సిహెచ్. భిక్షం, బడుగుల సైదులు, డి. రవి, పూలేబోయిన కిరణ్, చందర్‌రావు, కటూరి వెంకటేష్, మూర్తి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తరలిన లారీ అసోసియేషన్ నాయకులు

**కోదాడ టౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త**

రవాణా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు ఈ నెల 6న తమిళనాడు రాష్ర్టం లో నామ్‌కల్‌లో జరుగుతున్న సౌత్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ సమావేశాలకు కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర నాయకత్వంతో కలిసి హైదరాబాద్ ఎయిర్‌పోర్టు నుండి తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటార్ వెహికల్ యాక్టు రద్దు చేయడంతో పాటు సరుకు రవాణా పట్ల తలెత్తుతున్న సమస్యలు, రోజు రోజుకు పెరుగుతున్న ఇంధన ధరలు, ఇంకా అనేక రకాలుగా రవాణా రంగం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఈ సమావేశంలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తేనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్టు వైస్ ప్రెసిడెంట్ జవహర్ పాషా, తెలంగాణ లారీ అసోసియేషన్ గౌరవ సలహాదారులు ఆవుల రామారావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు, ఆలిండియా మోటార్ ట్రాన్స్‌పోర్టు కార్పోరేషన్ మెంబర్ కనగాల నాగేశ్వరరావు, సౌత్ ఇండియా లారీ సప్లయ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ ఫయాజ్ అలీ తదితరులు తరలివెళ్లారు.

## మల్లేపల్లిలో ఏఐటియుసి జిల్లా మహాసభలు

**కొండమల్లేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త**

నవంబర్ 13వ తేదీన కొండమల్లేపల్లి లో జరిగే ఏఐటియుసి నల్లగొండ జిల్లా పదవ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.కొండమల్లేపల్లిలో జరిగిన ఎఐవైఎఫ్ జిల్లా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు .కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ పెట్టుబడిదారుల కొమ్ముకాస్తుందని దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానం తిప్పికొట్టేందుకు కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నయని దాని వల్ల కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు రక్షణ చట్టాలు కల్పించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 10వ తేదీ కొండమల్లేపెల్లి లో జరిగే జిల్లా 10 వమహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు నల్పరాజు సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చాపల శ్రీను, సహయ కార్యదర్శి నూనె రామస్వామి, ఉపాధ్యక్షులు ఎండీ సయీద్,నూనె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణ పనులు పునః ప్రారంభం

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 05 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణ పనులను శనివారంపునః ప్రారంభించారు. ఆలయ నిర్మాణానికి కొణతం కృష్ణారెడ్డి స్థలం విరాళంగా ఇవ్వగా గతంలో దేవాలయం నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ ఆర్థిక ఇబ ్బందుల వలన నిర్మాణ పనులు నిలిచిపోగా నేడు తిరిగి పునః ప్రారంభించారు. ఈనెల 19న అయ్యప్ప స్వామి మండలపూజను నిర్వహిస్తున్నట్లు గురుస్వాములు చిన్నపల్లి శ్రీను, అయిల శ్రీనులు తెలిపారు. అత ్యధిక సంఖ్యలో అయ్యప్పసా ్వములు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుడు నాగండ్ల శ్రీధర్, కొణతం కృష్ణారెడ్డి, యారవ సురేష్, వెంపటి హరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 05 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రాథమిక రాత పరీక్షలలో అభ్యర్థులకు తీవ్ర నష్టం జరిగిందని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నేరేడుచర్లలోని అంబేద ్కర్ విగ్రహానికి కళ్లకు గంతలు కట్టుకొని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ ్య సూరా ్యపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మాట్లాడుతూ కానిస్టేబుల్ ప్రశ్నపత్రంలో 22, ఎస్ఐ ప్రశ్నపత్రంలో 7 తప్పిన మార్కులను కలపకుండానే ఫలితాలు వెల్లడించడంతో రా ష్ట్రవ్యాప్తంగా లక్ష లాది మంది అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని దీనికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. కటాఫ్ మార్కులలో జరిగిన అవకత వకలపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ పరీక్ష ఫలితాలలో అభ్యర్థులకు న్యాయం జరపకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దారోజు వివేక్, పరిక భరత్, సారగుండ్ల గోపి, కేశగాని సైదులు, ఆకారపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

**మునగాల, నవంబర్ 5 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారా యణ పిలుపు మేరకు శనివారం చిలుకూరు మండలంలోని రామాపు రం గ్రామానికి చెందిన బారు భాస్కర్ రావు 8వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ తను ఇచ్చిన పిలుపు మేరకు పలువురు దాతలు ముందుకు వచ్చి వృద్ధాశ్రమంలో అన్నదానం, పండ్లు పంపిణీ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు ఆలోచించి ముందుకు వచ్చి ఆశ్రమంలో ఉన్న వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రావు కుటుంబ సభ్యులు సావిత్రమ్మ, రామారావు, వేమూరి రమాదేవి, ఆరె రామకృష్ణారెడ్డి, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 11న కళ్యాణ మహోత్సవం

**మునగాల, నవంబర్ 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలోని స్వయంభు శ్రీ కోదండరామస్వామి తిరు కళ్యాణ మహోత్స వం ఈ నెల 11వ తేదీన రాత్రి 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబ శేషాచార్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా 12వ తేదీ గోదారంగనాథస్వామి తిరు కళ్యాణ మహోత్స వం నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరు కళ్యాణ మహోత్సవం సందర్భంగా పలు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఎఐటియుసి అలుపెరగని పోరాటం

**మునగాల, నవంబర్ 5 ప్రభాతవార్త**




దేశవ్యాప్తంగా స్వాతంత్ర్యం రావడానికి ముందే ఆవిర్భవించి నాటి నుండి నేటి వరకు కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి అలుపెరగని ఉద్యమం చేస్తుందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం స్మారక భవన్‌లో నిర్వహించిన ఎఐటియుసి మండల మహాసభకు ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక వ్యతిరేక విధానాలతో సంఘటిత రంగంలో ఉన్నటువంటి లక్షల మంది కార్మికుల పొట్ట కొట్టేందుకు సిద్ధమవుతుందని, లేబర్ బోర్డు ద్వారా కార్మికులకు అందుతున్న సంక్షేమ పథకాలను ఎత్తివేసేందుకు కుట్ర పన్ని బ్యాంకింగ్, ఎల్ఐసి, ఎయిర్‌లైన్స్, ఓడరేవులు, పోర్టులు, విశాఖ ఉక్కు, ఎరువుల కర్మాగారాలు, సింగరేణి లాంటి దిగ్గజ కంపెనీలను నష్టాలలో ఉన్నాయని చెబుతూ పెట్టుబడిదారులకు దాసోహంగా అప్పనంగా దారాదత్తం చేస్తూ కార్మిక వర్గానికి కొరకరాని కొయ్యలాగా కొత్త చట్టాలను తీసుకువస్తుందన్నారు. లేబర్ కోడ్‌లను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశారని, పెను ప్రమాదకారిగా తయారైన నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలను దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎఐటియుసి వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తుందని, రాష్ట్రంలో కూడా ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఆర్టీసి, విద్యుత్ రంగం, అంగన్‌వాడీ, ఆశా, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్యశాఖ, బయ్యారం గనులు, నూతన డ్రైపోర్టుల నిర్మాణం, కరీంనగర్ ఎరువుల కర్మాగారం విషయంలో కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మెతక వైఖరి అవలంభిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. కార్మిక హక్కులను కాలరాసేందుకు పాలక ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. న్యాయమైన డిమాండ్ల కోసం ప్రతి కార్మికుడు ఉద్యమానికి సిద్ద ం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల ప్రభాకర్, సీతారాం, శివ, మల్సూరు, జడ శ్రీనివాస్, దంతాల రాంబాబు, జివి రాజు, ఎస్‌కె లతీఫ్, సుధాకర్‌రెడ్డి, జక్కుల గురుమూర్తి, సారెడ్డి రాఘవరెడ్డి, జక్కుల వీరశేఖర్, దుస్సా కరుణాకర్, మహేష్, నారగోని గోపి, గోపాలకృష్ణ, ఉపేందర్‌రెడ్డి, లక్ష్మణ్, నరేష్, గట్టు వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి పట్టణాభివృద్ధికి సహకరించాలి

**సర్పంచి కుంభం శ్రీనివాస్‌గౌడ్**

**కొండమల్లేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త**

కొండమల్లేపల్లి పట్టణాన్ని అన్నిరంగాల్లో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని కొండమల్లేపల్లి సర్పంచి కుంభం శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం కొండమల్లేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో రోడ్లకు అడ్డంగా ఇండ్ల మధ్యన ఏపుగా పెరిగిన కంప చెట్లను జెసిబి ద్వారా అన్ని వార్డులలో తొలగింపు ప్రక్రియను సర్పంచి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా ప్రధాన రోడ్ల వెంట పార్కింగ్ టైల్స్ మీద ఉన్న మట్టిని, డస్ట్‌ను డోజర్ ద్వారా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ కొండమల్లేపల్లి గ్రామ వ్యాపారస్తులు రోడ్ల మీద ఎలాంటి నిర్మాణ వ్యర్థాలను వేయకుండా గ్రామ అభివృద్ధికి సహకరించాలని, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య వాహనాలలో తమ దుకాణాలకు,ఇండ్లకు సంబంధించిన చెత్తను అందించి గ్రామ పంచాయితీకి సహకరించాల్సింగా విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 8 నుండి 13 వరకు సామాజిక తనిఖీ గ్రామసభలు

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 05 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలో 1-10-2019 నుండి 31-3-2022 వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై 13వ విడతసామాజిక తనిఖీలో భాగంగా ఈ నెల 8 నుండి 13 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎండివో శంకరయ్య శనివారం తెలిపారు. ఈనెల 8న ఫత్తేపురం, 9న దిర్శించర్ల, కల్లూరు, ముకుందాపురం, కందులవారిగూడెం, పులగంబండతండా, వైకుంతపురం, మేడారం, చిల్లేపల్లి, 12న యల్లారం, బక్కయ్యగూడెం, బోడల్‌దిన్న, 13న పెంచికల్‌దిన్న, బూర్గులతండా, రోళ్లవారిగూడెం, సోమారం, దాచారం గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఈ నెల 14న స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు ఎండివో తెలిపారు.

## స్వయంభు సన్నిధిన ఘనంగా ఏకానామ ఉత్సవం

**మేళ్ళచెరువు నవంబర్ 05 ప్రభాతవార్త**

స్థానిక శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో కార్తీక మాసోత్స వాల కార్యక్రమాలలో భాగంగా 24 గంటలు ఓం నమశ్శివాయ ఏకానామ ఉత్స వం , మహాన్యాసపూర్వక రుద్రాభిషేకము, భజనలు, అన ్న ప్రసాదవితరణ, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు, శ్రీవెంకటేశ్వరునికి పంచామృతాభిషేకములు, పల్లకీ సేవలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, నర్సి ంహారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నరగిరినాధుని నర్సి ంహాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**తిరుమలగిరి నవంబర్ 05 ప్రభాతవార్త**



ఐకెపి, పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తుంగతుర్తి ఎమ్మెల్యే ్య గాదరి కిశోర్‌కుమార్ శనివారం మండలం లోని తొండ గ్రామంలో ఐకెపి ద్వారా, మున్సిపాల్టీకేంద్రంలోని పిఏసిఎస్ దా ్వరా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని శుభ్రం చేసుకొని కొనుగోలు కేంద్రాలవద్దకు తీసుకు వస్తే ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ కి ్వంటాకు రూ.2,060, బి.గ్రేడ్ రూ.2,040లు పొందవచ్చునిచెప్పారు. రైతులు తొందరపడి మధ్య దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ ఎన్.శాతవాహనరావు, ఎంపిపి నెమరుగొమలు స్ే్నహలత, జడ్‌పిటిసి దూపటి అంజలి, వైస్ ఎంపిపిబొడ్డు సుజాత, పిఏసిఎస్ చైర్మన్ పాలపు చ ంద్రశేఖర్, ఏపిఎం సైదయ్య, ఏవో వెంకటేశ్వర్లు, సిసి విజయలక్ష్మి,టిఆర్ఎస్ నాయకులు తిరుమలి యాదగిరి, కొమ్మినేని సతీష్, భాస్కర్, గోపాల్‌రెడ్డి, మల్ల్లయ్య, లింగయ్య, మహి ళ సంఘ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారవేత్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**తిరుమలగిరి నవంబర్ 05 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలకేంద్రానికి చెందిన ప్రముఖ వా ్యపారవేత్త గబె ్బట అంజయ్య ఇటీవల మరణించడంతో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుమారుడు గబ్బెట సంపత్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీ కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలత, కొమి ్మనేని సతీష్, తిరుమలి యాదగిరి, దుంపల కృష్ణారెడ్డి, తెడ్డు భాస్కర్, నరోత్తమరెడ్డి, నాని శ్రీను,రాముగౌడ్, కందుకూరి ప్రవీణ్, వై.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ రూల్‌ను అమలు చేయాలి

**తిరుమలగిరి నవంబర్ 05 ప్రభాతవార్త**



తిరుమలగిరి డిటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో వెలిశాల కాంప్లెక్స్ ప్రధానోపాధా ్యయులు ఆ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధా ్యయులకు సంబంధించి న టిఎస్ ఎల్ఐజి, జిటిఎఫ్, ఈఎల్ఎస్, ఎస్‌జిఎస్ నమోదులను వారి వారి సర్వీస్ పుస్తకాలలో నమోదు చేసి అప్‌డేట్ చేయాలని డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆనందభాస్కర్ అన్నారు. శనివారంఆయన విలేకరులతో మాటా ్లడుతూ వీటికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేయడం జరిగిందని, ఉపాధ్యాయుడు వారికి సంబంధించిన సర్వీస్ విషయాలను కూడా నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుడిపాటి నరేష్ తదితరులు పాల్గొ ్న్నారు.

## పేదవారి ఇంటి కల నేరవేర్చాలి

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 05 ప్రభాతవార్త**




ప్రభుత్వం పేదవారి ఇంటి కల నేరవేర్చాలని సిపిఐ రా ష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కారా ్యలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహ నిరా ్మణశాఖ మంత్రిగా ఉత్తమ్ పని చేసిన కాలంలో మొదలు పెట్టిన గృహ సముదాయాల నిర్మాణాలు పూర్తి కాకుండా పోయిందన్నారు. వేల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణాలు పూర్తి కాకపోగా నిరుపయోగంగా మారిపోయాయన్నారు. ప్రజా ధనం వృధా అవడంలో గత పాలకులు, నేటి పాలకులు కారణమవుతున్నారన్నారు. ఏ పాలకవర్గం పేదలకు నిర్మించిన ఇండ్లను పంపిణీ చేయడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్న గృహ సముదాయాల పంపిణీకి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సిపిఐ గతంలో పేదల పక్షాన పోరాటాలు చేసి ఫలితాలు సాధించిన విషయం మరువరాదన్నారు. ప్రజాధనం వృధా కాకుండా ప్రజలకు మేలు జరిగేలా సిపిఐ వ్యవహరిసు ్తందని తెలిపారు. ఈ కార ్యక్రమంలో సిపిఐ రా ష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కా ర్యదర్శి గుండు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన



**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 05 ప్రభాతవార్త**

మండలంలోని వేపలసింగారం గ్రామంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడలను ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. 116 మేలుజాతి దూడలను సూర్యాపేట జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ అధికారి డా.డి.శ్రీనివాసరావు, డా.కె.అనిల్‌కుమార్, సహాయ సంచాలకులు, కోదాడ డాక్టర్ రూప్‌కుమార్, హుజూర్‌నగర్ డా. కె.వీరారెడ్డి, చిలుకూరు డా.నాగేంద్రబాబు, గ్రామ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, పిఏసిఎస్‌చైర్మన్ రాధాకృష్ణ, పాడి, పశు పెంపకదారులు, పశువైద ్య సిబ్బంది పాల్గొన్నారు.

